క్లుప్తంగా

పదవ తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాజకుమార్

సాలూరు: పదవ తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు అమలు చేయాలని ఎంఈఓ రాజకుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మున్సిపాలిటీలోని గాడివీధి మున్సిపల్ హైస్కూల్‌లో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యాప్రమాణాల స్థాయి మరింత పెంచాలని సూచించారు. అందుకోసం మెరుగైన విద్యాబోధన అందించాలని చెప్పారు. విద్యార్థులు లక్ష్యాలతో కూడిన విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దాలని కోరారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది

సీతానగరం: దీర్ఘకాలంగా అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ అనబంధ సంఘం ద్వారా జిల్లా కార్యదర్శి వి.రామలక్ష్మి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఇంతవరకూ పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విజయవంతమైన వైద్య శిబిరం



వైద్యశిబిరంలో నిర్వహిస్తున్న తనిఖీలు

పార్వతీపురం: పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో విజయనగరం శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని హెల్త్, మెడికల్ క్యాంపు చైర్మన్ డా.యాళ్ల వివేక్ ప్రారంభించారు. ఈ శిబిరానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి 105మంది తనిఖీ కోసం విచ్చేశారు. అందులో 46మందిని ఆపరేషన్ల కోసం పుష్పగిరి ఆస్పత్రికి తరలించినట్లు డాక్టర్ తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులకు అవసరమైన సదుపాయాలను లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు కల్పించారు. ఈ శిబిరంలో క్లబ్ అధ్యక్షుడు డి.మోహనరావు, కార్యదర్శి వెంకటప్రసాద్, ట్రెజరర్ జి.కేశవరావు తదితరులు ఉన్నారు.

జోగింపేట వైఎస్సార్ కాలనీలో విద్యుద్దీకరణ పనులు



వైఎస్సార్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఏఈ అరసాడ జగన్మోహనరావు

సీతానగరం: మండలంలోని జోగింపేట వైఎస్సార్ కాలనీలో సర్పంచ్ కె.సింహాచలం ఆధ్వర్యంలో విద్యుద్దీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆశాఖ ఏఈ అరసాడ జగన్మోహనరావు తెలియ జేశారు. జగనన్న లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణం పూర్తి కావస్తున్నందున లబ్ధిదారులు గృహప్రవేశాలకు సిద్ధం అవుతున్నట్లు ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి సర్పంచ్ సింహాచలం తీసుకురావడంతో ఆయన ఆదేశాల మేరకు విద్యుద్దీకరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పవన్, కూలీలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

కురుపాం: స్థానిక ఆదర్శ పాఠశాలలో జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కురుపాం మండల విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అకడమిక్ మానటరింగ్ అధికారి బి.శ్రీనివాసరావు లెస్సన్ ప్లాన్ తయారీ, వ్యక్తిగత లక్ష్యాలు, గ్రూప్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం.

జగన్‌మోహన్‌రెడ్డిని
మళ్లీ ఆశీర్వదించండి

సాలూరు: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి సువర్ణయుగ పరిపాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని సాలూరు వైస్‌ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్‌లు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం సాలూరు మండలంలోని సంపంగిపాడు సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు అందించిన నగదు, అభివృద్ధి పనుల వివరాలను తెలియజేసే సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, ప్రజాప్రతినిధులు, నాయకులు చంద్రయ్య, సుబ్బారావు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయండి

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పనిచేయాలని వైస్‌ఎంపీపీ రెడ్డి సురేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పార్వతి ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ ఉద్యోగులతో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మైదాన ప్రాంతాలతో పోలిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక పరిస్థితులు ఉంటాయని, అక్కడి ప్రజలకు ప్రజాసంక్షేమ పథకాల గురించి అవగాహన పెంపొందించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



సాలూరు: సంపంగిపాడు సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ పార్వతి, ప్రజాప్రతినిధులు, నాయకులు



సాలూరు: సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌ఎంపీపీ రెడ్డి సురేష్

బలిజిపేటలో..

బలిజిపేట: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినే తిరిగి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ బలిజిపేట మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ అన్నారు. ఈ మేరకు మండలంలోని సుభద్ర సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పి.లత, ఎంపీడీఓ కార్యాలయం ఏఓ భానుమూర్తి, సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, జి.సింహాచలం, ఆర్.శ్రీనివాసరావు, పి.నారాయణరావు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమం

సీతానగరం: జగనన్న పాలనలో ఇంటింటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోందని సీతానగరం జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు అన్నారు. ఈ మేరకు మండలంలోని వెంకటాపురంలో మంగళవారం వారు సచివాలయ కన్వీనర్లు బి.ముకుందరావు, బి.గౌరునాయుడు, సత్యనారాయణల ఆధ్వర్యంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై.గోపాల నాయుడు, ఆర్వీ పార్థసారథి, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.రమేష్, ఆర్. అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ టి.సూర్యనారాయణ, ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, ఎంపీటీసీ జి.సంతోషికుమార్, ఉపసర్పంచ్ ఆర్.రాము, డి.నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

పాచిపెంట: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని పాచిపెంట ఎంపీపీ బి.ప్రమీల అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం- 1లో మంగళవారం నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జీ, వైస్ ఎంపీపీలు కొరుపల్లి రవీంద్ర, మీసాల నారాయణ, ఎంపీటీసీ దండి ఏడుకొండలు, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం మండలంలో...

పార్వతీపురంటౌన్: ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే కావాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పార్వతీపురం మండలంలోని జమదాల గ్రామంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జమదాల గ్రామానికి సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.22.70కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. నాడు-నేడు పథకంలో పాఠశాలలు, ఆస్పత్రులు, సచివాలయ కార్యాలయాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు రూ. 2.64 కోట్లు వెచ్చించిందని చెప్పారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో గ్రామ ప్రజలకు అందించిన సహాయాన్ని తెలియజేసే ఆర్థిక వివరాలు గల ప్రదర్శన బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆపుబాబు నాటకం జగనన్నే మా నమ్మకం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బి.రేవతమ్మ, ఎంపీపీ ఎం.శోభారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.రమేష్, వైస్ ఎంపీపీ బి.రవికుమార్, మాజీ సర్పంచ్ బి.రామకృష్ణ, పార్టీ ఉపాధ్యక్షుడు బి. కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ వి.గురురాజు, జేసీఎస్ కన్వీనర్ బి. వాసుదేవరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కన్వీనర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



బలిజిపేట: సుభద్ర సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ



సీతానగరం: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములు నాయుడు



పాచిపెంట: వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: అర్హులకు శతశాతం ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యంగా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఐటీడీఏలో పరిధిలో గల మూడు మండలాల సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల, మత, భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేసి అర్హులకు పథకాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు ఎస్. జగన్నాథరావు, బి.రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్ బి.వాసుదేవరావు, ఎంపీడీఓ షేక్ మహ్మద్ అఖీబ్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

104 వాహనంలో మందులు, రికార్డుల పరిశీలన

సీతానగరం: అత్యాధునిక వసతులతో 104 సంచార వైద్య కేంద్రం ద్వారా ప్రభుత్వం గ్రామాల్లోనే మెరుగైన సేవలందిస్తోందని 104 వాహనాల తనిఖీ ఎగ్జిక్యూటివ్ మురళీకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో 104 సంచార వైద్య కేంద్ర వాహనాలను, సీతానగరం 104 వాహనంలో మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నా వారికి రోగ నిర్ధారణకు అవసరమైన వైద్య పరీక్షలు చేయడం, వ్యాధి నిర్ధారణ చేసిన డాక్టర్ సిఫార్సుల మేరకు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వ్యాధి తగ్గుముఖం పట్టినంతవరకూ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడానికి అవసరమైన మందులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఈశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.



మందుల నిల్వలను పరిశీలిస్తున్న ఎగ్జిక్యూటివ్ మురళీకృష్ణ

14, 15 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ఆందోళన

పాలకొండ రూరల్: తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 14, 15 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్టు ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సంఘ నాయకులు కె.గౌరీశ్వరి అన్నారు. ఈ మేరకు మంగళవారం కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు కనీస వేతనం, ప్రభుత్వ సెలవులు, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. పని భారం తగ్గించేలా చూడాలని, సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రాధరాణి, గౌతమి లక్ష్మి, శ్రీదేవి, శిఆంత కుమారి తదితరులున్నారు.

చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఏపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ పంచాయతీరాజ్ డైరెక్టర్ మురళి

జియ్యమ్మవలస: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సచివాలయ ఉద్యోగులతో ఏపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ పంచాయతీరాజ్ డైరెక్టర్ జె.మురళి మంగళవారం సమావేశమై, పలు సూచనలు చేశారు. ప్రతీ ఉద్యోగి చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందేలా చూడాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతీ సమస్యను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు కూడా యోగా, ధ్యానం చేస్తే పని ఒత్తిడి నుంచి దూరం కావచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆశ'ల సమస్యలు పరిష్కరించండి



బలిజిపేట పీహెచ్‌సీ వైద్యాధికారిణికి వినతి పత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

బలిజిపేట: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ఆశవర్కర్లు బలిజిపేట, అరసాడ, గలావల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈనెల 14, 15తేదీలలో సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ల వద్ద 36గంటల ధర్నా నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ చేయాలి. రూ.పదివేలు రిటైర్‌మెంట్ పెన్షన్ ఇవ్వాలి. సంక్షేమ పథకాల అమలు చేయాలి. మరణించిన ఆశవర్కర్ల స్థానంలో వారి కుటుంబీకులకు అవకాశం ఇవ్వాలి. కనీస వేతనం అమలు చేయాలనే డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో అరుదైన చికిత్స

సాలూరు: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో వైద్యులు మంగళవారం అరుదైన వైద్యచికిత్స చేసి ఓ రోగి ప్రాణాలను కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. హైడ్రోన్యూమో తొరాక్స్ (ఊపిరితిత్తులలో నీరు, గాలిచేరడం)తో ఓ రోగి ఆసుపత్రిలో చేరాడు. ఆ రోగికి ఆక్సిజన్ స్థాయి పడిపోయి ప్రాణహాని జరిగే పరిస్థితి ఉంటుంది. ఇటువంటి రుగ్మతకు రోగిని వెంటనే జిల్లా ఆస్పత్రులకు సాధారణంగా తరలిస్తుంటారు. అయితే స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యులు వెంటనే స్పందించి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రత్నకుమారి, వైద్యులు శాంతిప్రియ, అనిల్‌ల ఆధ్వర్యంలో చికిత్స ప్రారంభించారు. రోగికి ఛాతీలో ట్యూబ్ వేయడం వల్ల ప్రమాదం తప్పింది. వైద్యులకు ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.



చికిత్స చేస్తున్న ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రత్నకుమారి, వైద్యులు అనిల్, శాంతిప్రియ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రంగునాయుడు

మక్కువ: రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు కోరారు. ఈ మేరకు మక్కువ మండలంలోని కాశీపట్నం రైతుభరోసా కేంద్రంలో మంగళవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ దళారులకు విక్రయించవద్దన్నారు. నాణ్యతా ప్రమాణాలు సరిగా చూసి, ట్రక్ షీట్ జనరేట్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

గడువులోగా రేషన్ సరుకుల పంపిణీ

సీతానగరం: మండలంలో రేషన్ కార్డులున్న వినియోగదారులకు నిత్యావసర సరుకులు నిర్దేశించిన గడువులోగా ఇంటింటికీ పంపిణీ చేయాలని తహసీల్దార్ ఎన్వీ రమణ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన చినభోగిలిలో రేషన్ సరుకుల పంపిణీ, తూకం, ఎన్నిసరుకులు ఇస్తున్నారనే అంశంపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో వినియోగదారులకు ఉదయానికే నిత్యావసర సరుకులు పంపిణీ ఏవిధంగా జరుగుతోందో వారం రోజులుగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. రేషన్ వాహనం ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం, రాయితీపై కందిపప్పు, పంచదార వినియోగదారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నిత్యావసర సరుకులు అందని వారు స్థానిక వీఆర్వోలకు తెలియజేయాలని సూచించారు.



చినభోగిలిలో రేషన్ పంపిణీ వాహనం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్వీ రమణ

పంచగవ్య ద్రావణం తయారీ

బలిజిపేట: మండలంలోని మిర్తివలస గ్రామంలో గల బయో ఇన్‌పుట్ సెంటర్‌లో 800లీటర్ల పంచగవ్య ద్రావణాన్ని తయారుచేసినట్లు ఎంసీఆర్‌పీ లక్ష్మి తెలిపారు. ఈ ద్రావణం తయారీకి శివాలయాల్లో జరిగిన అభిషేకాల్లో పంచామృతాలను సేకరించి 600లీటర్ల పంచామృతానికి 80కిలోల ఆవుపేడలో 8కిలోల ఆవునెయ్యి కలిపి, 120లీటర్ల గోమూత్రం, 40కిలోల బెల్లం, రెండు అరటి గెలల పండ్లు కలిపి తయారుచేసినట్లు చెప్పారు. ఈ పంచగవ్యను కాయగూరలు, పండ్ల తోటలలో ఉపయోగించవచ్చని, దీనివల్ల అధిక దిగుబడులు వస్తాయన్నారు. మండలంలో ప్రకృతి వ్యవసాయ రైతులు మిర్తివలస బయో ఇన్‌పుట్ సెంటర్ వద్ద తయారుచేసిన పంచగవ్యను కొనుగోలు చేసి వినియోగించుకోవడం మంచిదని సూచించారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.



మిర్తివలసలో తయారుచేస్తున్న ద్రావణం

సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం చర్చి సెంటర్‌లో గల చర్చి సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్లకు సెమిక్రిస్మస్ శుభాకాంక్షలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో లక్ష మంది ప్రజలు ఉండగా కేవలం దైవ సేవకులుగా ఉండే అవకాశం పాస్టర్లకు కల్పించారన్నారు. దేవుని సేవలో తరించి ప్రజలను దేవునికి దగ్గర చేసి క్రీస్తు ప్రభువు ఆశీర్వాదం అందించాలని పాస్టర్లను ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దైవసేవకులు, సంఘం కాపర్లకు వస్త్రాలను ఎమ్మెల్యే అందజేశారు.



పాస్టర్లకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

ప్రజలకు అందుబాటులో ఉండాలి

గుమ్మలక్ష్మీపురం: సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఏపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ పంచాయతీరాజ్ డైరెక్టర్ జె.మురళి సూచించారు. స్థానిక వైటీసీలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు రీఫ్రెషర్ శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది విధులు, వలంటీర్ల సేవలపై అవగాహన కల్పించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందించాలన్న సదుద్దేశ్యంతోనే ప్రభుత్వం సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు.